# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జనగామ

బుధవారం 8 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 8, 2023

JANAGAON

పేజీలు : 8 PAGES




హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల సతీశ్-రజిని దంపతులు

## ఇక వార్ వన్‌సైడే..

- బీఆర్ఎస్‌లో చేరికల జోష్..
- జోరుగా కొనసాగుతున్న వలసలు
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి గులాబీ కండువాలు కప్పుకున్న నాయకులు
- హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ఎస్ సమక్షంలో చేరిన పాలకుర్తి, జనగామ కాంగ్రెస్ నేతలు
- మంత్రి ఎర్రబెల్లి, మాజీ మంత్రి పొన్నాల ఆధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు

2

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జలకళ కనిపిస్తోంది. కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంతో పాటు ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల స్థిరీకరణతో ఉమ్మడి జిల్లాలోని దాదాపు ప్రతి చెరువుకూ నీళ్లు చేరాయి. వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో సాగునీటి శాఖ పరిధిలో 6,030 చెరువులు, పెద్ద కుంటలు ఉన్నాయి. వీటిలో 2,804 చెరువులు ఇప్పుడు అలుగు పోస్తున్నాయి. మరో 3,218 చెరువులు సగటున 75 శాతం నుంచి పూర్తిగా నిండి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అన్ని చెరువుల్లోకి పూర్తిగా నీళ్లు చేరలేదు. ఇప్పుడు మండు వేసవిలోనూ నిండుగా నీళ్లు ఉంటుండడంతో గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. చెరువులు అలుగు పడుతున్న దృశ్యాలు పల్లెలకు నిండుదనం తెచ్చాయి. ఈ సారి వానకాలానికి సమానంగా యాసంగిలో వరి సాగయ్యే పరిస్థితి ఉన్నది.

- వరంగల్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)







# జల సిరి

**నిండుకుండల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా చెరువులు**

- తాగు, సాగు నీటికి తప్పిన గోస
- పుష్కలంగా నీటి వనరులతో ప్రతి ఎకరా సాగులోకి..
- ఎస్సారెస్పీ, దేవాదులతో మెరుగైన నీటి లభ్యత
- పచ్చబడిన 14 లక్షల ఎకరాల ఆయకట్టు
- ఆరు జిల్లాల్లో 6,030 చెరువులు
- మిషన్ కాకతీయతో పెరిగిన నీటి నిల్వ సామర్థ్యం
- ఈ దఫా వానకాలంతో సమానంగా యాసంగిలో పంటలు సాగయ్యే అవకాశం

2లో

## జనగామ సమగ్రాభివృద్ధే ధ్యేయం..

**ఆశీర్వదిస్తే.. ఐదేళ్లు సేవకుడిగా ఉంటా**

8

- ప్రగతి పనులను పరుగులు పెట్టిస్తా
- నియోజకవర్గాన్ని అద్దంలా మారుస్తా
- సీఎం కేసీఆర్ దీవెనలు..ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తా.. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు
- హాజరైన మాజీ మంత్రి పొన్నాల, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి, ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు

సీఎం కేసీఆర్ దీవెనలు.. ప్రజల ఆశీర్వాదం, పెద్దల సహకారంతో ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించి జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లుతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పల్లా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం కేసీఆర్ జనగామ జిల్లాను ఇచ్చారు.. రాదనుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చింది.. అద్భుతమైన సమీకృత కలెక్టరేట్ నిర్మించుకున్నాం.. ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను..' అని పేర్కొన్నారు.

-జనగామ, నవంబర్ 7(నమస్తేతెలంగాణ)



జనగామలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి పొన్నాల, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి

## అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్



తానేదార్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

7

- దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు
- సీఎం కేసీఆర్ పాలనలో పెరిగిన తలసరి ఆదాయం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి